# 70th Foundation Day of ICCR

April 09, 2020

## ICCR యొక్క 70 వ ఆవిర్భావ దినోత్సవం

ఏప్రిల్ 09, 2020

ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ICCR) తన 70 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏప్రిల్ 9 న జరుపుకుంటోంది. అయితే, ఇదివరకు ప్రణాళిక వేయబడిన వేడుకలన్నీ కోవిడ్ -19 నేపథ్యంలో ఒక సంవత్సరం వాయిదా వేయబడ్డాయి.

"ICCR యొక్క ముఖ్య ఉద్దేశం; భారతీయ సంస్కృతిపై స్పష్టమైన అవగాహనను పెంపొందించడం. యావత్ ప్రపంచం మునుపెన్నడూ లేని సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో, ఒంటరితనం మరియు ఏకాకితనం అనుభవిస్తున్నప్పుడు, వాసుధైవ కుతుంబకం అనగా యావత్ ప్రపంచం ఒకటే కుటుంబం అనే భారతీయ తత్వశాస్త్రం యొక్క సందేశం గతంలో కంటే ప్రస్తుత పరిస్థితులలో ఎక్కువ సందర్భోచితంగా మారింది. ఈ లాక్డౌన్ పరిస్థితిలో కూడా, ICCR యోగా, శాస్త్రీయ నృత్యాలు, హిందీ మరియు సంస్కృతంలకు ఇ-ట్యుటోరియల్స్ నిర్వహించింది. మేము 'జీవితం ముందుకు సాగిపోవాలి' అని స్ఫూర్తి' తో పని చేస్తున్నాము. ఐక్యతతో COVID-19 సవాళ్లను ఎదుర్కొనుట అనే అంశంపై ప్రపంచ చిత్ర లేఖ పోటీ ఇప్పటికే ప్రకటించబడింది మరియు ఇలాంటి అనేక కార్యక్రమాల ద్వారా నడుము కట్టుకుని లేచి నిలబడతామని" ఈ సందర్భంగా ICCR అధ్యక్షుడు డాక్టర్ వినయ్ సహస్రబుద్ధి తన సందేశంలో తెలిపారు.

భారతదేశం మరియు ప్రపంచ దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు, పరస్పర అవగాహనను పెంపొందించడం మరియు బలోపేతం చేయడం, ఇతర దేశాలు మరియు ప్రజలతో సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడం అనే ఉద్దేశ్యంతో 1950 లో భారతదేశ మొదటి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ICCR ను స్థాపించారు.

గత ఏడు దశాబ్దాలుగా, ICCR ఒక సంస్థగా తన పనితీరుద్వారా భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి సరికొత్త కోణాలను సొంతం చేసుకుంది మరియు నిర్దిష్ట లక్ష్యాలతో రూపొందించిన కార్యక్రమాల ద్వారా బాహ్య వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క ‘మృదు శక్తి’ అంగముగా అవతరించింది.

విదేశాలలో ఉన్న ICCR యొక్క 38 సాంస్కృతిక కేంద్రాలు మరియు భారతదేశంలోని 19 ప్రాంతీయ కార్యాలయాల ద్వారా సాంస్కృతిక, విద్యా మరియు మేధోమదన మార్పిడి మరియు విదేశాలలో భారతీయ సంస్కృతిని ప్రోత్సహించడం వంటి వివిధ విస్తరణ కార్యకలాపాలను సాగిస్తుంది, వీటిలో భారతీయ కళ, చరిత్ర, ముక్కోటి సంప్రదాయాలు, నృత్యం, సంగీతం, యోగా, భాషలు, ఆహారం, పండుగలు మరియు సమకాలీన సమస్యలు మొదలైనవి ఉన్నాయి.

ప్రపంచ సమాజంలో భారతీయ సంస్కృతిపై స్పష్టమైన అవగాహనను సృష్టించే లక్ష్యంతో ICCR నిర్వహిస్తున్న ప్రధాన కార్యక్రమాలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు:

i. విదేశాలలో భారతదేశ పండుగలను నిర్వహించడం, విదేశాలలో భారతీయ సాంస్కృతిక ప్రతినిధుల ప్రయాణాలను స్పాన్సర్ చేయడం ద్వారా భారతీయ కళారూపాలను ప్రోత్సహించడం;

ii. భారతదేశంలో విదేశీ సాంస్కృతిక బృందాలను మరియు అంతర్జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించడం;

iii. భారతదేశంలో మరియు విదేశాలలో కళ మరియు హస్తకళల ప్రదర్శనలు;

iv. విదేశాలలో భారతదేశం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పే విగ్రహాల మరియు ప్రతిమల బహుకరణ;

v. అంతర్జాతీయ విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్ పథకాలను అమలు చేయడం;

vi. ఫెలోషిప్ కార్యక్రమాలు, విదేశీ సంస్థలు / విశ్వవిద్యాలయాలలో భారతీయ బోధకు చోటు కల్పించడం;

vii. భారతదేశం యొక్క ఈషదర్శనం కోసం విదేశాల నుండి విశిష్ట విద్యా సందర్శకులను ఆహ్వానించడం;

viii. పురస్కార కార్యక్రమం (పూర్వ విద్యార్థులు, ఎండోలజి మరియు సంస్కృతం);

ix. విదేశాలలో భారతీయ భాషలను, ముఖ్యంగా హిందీ మరియు సంస్కృతం మరియు భారతీయ సాహిత్యాన్ని అర్థంచేసుకునే కార్యకలాపాలను ప్రోత్సహించడం;

x. యోగాను ప్రోత్సహించడం మరియు విదేశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం;

xi. వార్షిక ఉపన్యాస సిరీస్‌ను నిర్వహించడం (మే 21 న ప్రపంచ సాంస్కృతిక దినోత్సవం సందర్భంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ స్మారక ప్రసంగం నిర్వహణ)

సంవత్సరాలుగా, ఆలోచనలు, ఆదర్శాలు మరియు సంస్కృతుల అంతర్ఫలదీకరణం ద్వారా, ICCR మన సహస్రాబ్ది పాత నాగరికత మరియు సాంస్కృతిక విలువలను ప్రపంచానికి తీసుకువెళ్ళింది మరియు వాసుధైవ కుటుంబకం- ప్రపంచమంతా ఒక కుటుంబం అనే భావాన్ని పోషిస్తుంది. జ్ఞానోదయ ప్రపంచీకరణ స్ఫూర్తితో నింపబడిన ICCR పూర్వ విద్యార్థుల యొక్క బలమైన శ్రేణి, ICCR సందేశాన్ని వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కౌన్సిల్ ఇప్పుడు ఏటా వివిధ భారతీయ విశ్వవిద్యాలయాలు / సంస్థలలో స్నాతక, స్నాతకోన్నత, ఎం. ఫిల్. / పిహెచ్‌డి మరియు పోస్ట్-డాక్టోరల్ ఫెలోషిప్‌లకు సుమారు 4,000 స్కాలర్‌షిప్‌లను అందిస్తుంది.

భారతీయ సంస్కృతికి, నాగరికతకు ఎప్పుడూ జ్ఞాన తపన ప్రాథమికాంశముగా ఉంది. ప్రాచీన కాలం నుండి, భారతదేశం ప్రపంచం నలుమూలల నుండి జ్ఞాన-అన్వేషకులను మరియు పరిశోధనాత్మక వ్యక్తిత్వాలను ఆకర్షించింది. భారతదేశం సమావేశాలు, సెమినార్లు, భారతీయ అధ్యయనాల కోర్సులు మరియు భారతీయ సంస్థల పూర్వ విద్యార్థుల కార్యకలాపాల ద్వారా మరియు విద్యా మార్పిడిని ప్రోత్సహించడం ద్వారా అభ్యాస కేంద్రంగా కొనసాగుతోంది.

ఏడు దశాబ్దాలుగ ఉన్న మా ఉనికికై గర్వంగా మరియు ఆనందంగా ఉంది. COVID19 మహమ్మారిని ఎదుర్కొంటున్న కారణంగా, భారతదేశం మరియు విదేశాలలో వివిధ ఆన్‌లైన్ కార్యకలాపాలను చేపట్టడం ద్వారా ఏప్రిల్ 9 న ICCR తన ఆవిర్భావ దినోత్సవాన్ని గుర్తు చేసుకుంటుంది. భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ విద్యార్థులు మరియు ప్రవాసభారతీయుల

కోసం వ్యాస పోటీలు జరుగుతాయి. భారతదేశంలో చదువుతున్న ICCR విద్యార్థుల కొరకు ఒక బ్లాగ్ ప్రారంభించబడుతుంది మరియు విదేశాలలో ఉన్న మన భారతీయ మిషన్లు వారు పంపబడిన ఆయా దేశాలలో ఈ రోజును తగిన విధంగా జరుపుకుంటారు.

**క్రొత్త ఢిల్లీ**
**ఏప్రిల్ 09, 2020**

Disclaimer: This is an approximate translation. The original is available in English on MEA’s website and can be referred to as an official press release.